# కే రేగుబల్లి ఆశ్రమ పాఠశాలకు సోషల్ ఉపాధ్యాయులు కేటాయింపు

5

- కెరటం వార్త కథనానికి స్పందన




కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్

శుక్రవారం 08 నవంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ఖమ్మం మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

- సిసిఐ తేమ శాతం నిబంధనలు ఎత్తివేయాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్‌లో రైతులు ధర్నా
- పత్తి రైతులకు కనీస మద్దతు ధర రైతులకు లభించే విధంగా వ్యవసాయ మంత్రి తుమ్మల కృషి చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ఏర్పాటు చేయాలని, ఈ నామ్ పేరుతో జెండా పాట లేకుండా పత్తి కొనుగోలుతో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, సిసిఐ తేమ మిగతా 2లో..






# రూ.8కోట్ల 90 లక్షల రోడ్ల నిర్మాణాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

2



# పత్తి మార్కెట్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

3



# మార్క్సిజాన్ని అమలు చేసిన మహనీయుడు లెనిన్...

3



# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమగ్ర మిగతా 2లో..



# ఖమ్మం మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



(మొదటిపేజీ తరువాయి..)

శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం పత్తి మార్కెట్లో కొనుగోలు జరుగుతున్న తీరు ను రైతుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన అరకోర మద్దతు ధర క్వింటాలకు రూ 7521 కూడా లభించే పరిస్థితి లేదనిఅన్నారు, 6700 నుంచి 5000 లోపు పత్తి కొనుగోలు ఖమ్మం మార్కెట్లో జరుగుతుంది అని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తేమ శాతం నిబంధనలు పత్తి రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయి అని తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు, కొనుగోలు సమయంలో నిర్ణయం చేసిన ధర కూడా పత్తి కాటాలు సమయం కు కోత పెట్టి రైతులు నష్టం చేయడం పై వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు తెగుళ్లుమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి అమ్మకం లో రైతులు నష్టపోతున్నారు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులకు మద్దతు ధర అందించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు, ఎర్రా శ్రీనివాసరావు, తాళ్ళపల్లి కృష్ణ, శీలం నరసింహారావు,ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు వాసిరెడ్డి ప్రసాద్ ఎస్ కె మీరా, సుదర్శన్ రెడ్డి,చెరకు మల్లి కుటుంబరావు,కోల్లేటి ఉపేందర్,బోడేపూడి వీరభద్రం, పాపినేని రాం నర్సయ్య, బండారు యాకయ్య, హిమం, తదితరులు పాల్గొన్నారు.

## రూ.8కోట్ల 90 లక్షల రోడ్ల నిర్మాణాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన



**ఖమ్మం, చింతకాని, కెరటం న్యూస్**

రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు. గురువారం ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటి ంచి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపు రం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి..)

ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణకు నిర్దేశించిన ఫార్మాట్ లో ఫారం లు సిద్ధమయ్యాయా, సర్వే సిబ్బందికి అవసరమైన పరికరాలు, స్టేషనరీ ఐటెమ్స్ పంపిణీ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 8 నుంచి ఖమ్మం జిల్లాలో ఇంటింటికి తిరుగుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ ప్రారంభించాలని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం వర్గానికి జెడ్పీ డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, ఖమ్మం కార్పొరేషన్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వైరా నియోజకవర్గానికి ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మధిర నియోజకవర్గానికి రెవెన్యూ డివిజన్ అధికారి ఖమ్మం నర్సింహారావు, సత్తుపల్లి నియోజకవర్గానికి ఆర్డిఓ కల్లూరు రాజేందర్ లు ఇంచార్జి లుగా ఉంటారని అన్నారు. సర్వే ప్రాముఖ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. అసెంబ్లీ ఇంచార్జి అధికారులు ఏదైనా శాఖ నుంచి సరైన స్పందన లేకపోతే సమాచారం అందిస్తారని, వెంటనే పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు పూర్తి స్థాయిలో బాధ్యతలను స్వీకరించి సర్వే పనులు ప్రారంభించేలా సన్నద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నియమించిన ఎన్యుమరేటర్లు వెంటనే రిపోర్టు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు రిపోర్ట్ చేయని ఎన్యుమరేటర్లకు గల కారణాలను సంబంధిత శాఖ అధిపతుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే విధులు చాలా తప్పనిసరి అని, ఇది వాలంటరీ పని కాదని తప్పనిసరిగా చేయాల్సిన బాధ్యతని, దీనిపై నిర్లక్ష్యంగా వహించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, సర్వే నిర్వహణకు ప్రాథమికంగా అవసరమైన సామాగ్రి, ప్రశ్నావళి ఫార్మాట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్వే నిర్వహణకు నియమించిన ఎన్యుమరేటర్లు విధులకు హాజరయ్యే విధంగా సంబంధిత శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పేరెల్లి శ్రీను



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మంలో జరిగిన జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యులు జాల్ అభిజిత్ దేవ్, రాజు రెడ్డిలు పాల్గొన్నారు. వారి సమీక్షంలో జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులుగా పేరెల్లి శ్రీను, ఉపాధ్యక్షులుగా కొమ్మినేని వీరన్న , కోశాధికారిగా ఎస్.కె అఫ్రోజ్‌లు ఎన్నికైనారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి కే. నవీన్ కుమార్ , జిల్లా సంయుక్త కార్యదర్శులు సిహెచ్ రాజేష్ కుమార్, డి.కోటేశ్వరరావు, జిల్లా కోశాధికారి వి.పుల్లారావు , జిల్లా కార్యనిర్వాహక సభ్యులు కె.శైలజ, వై. శ్రీనివాసరావు, బి. కోటేశ్వరరావు, కే.వాణి, కే. శేఖర్ లను కూడా ఎన్నుకున్నారు . అనంతరం వచ్చిన జిల్లా అతిథి అధ్యాపకులు వారందరినీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మార్క్సిజాన్ని అమలు చేసిన మహనీయుడు లెనిన్...

- సి.పి.ఐ నేత బాగం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అక్టోబర్ విప్లవ స్ఫూర్తి, అజేయం, అజరామరమని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. అక్టోబర్ విప్లవం ప్రపంచగతిని మార్చివేసిందని అనేక దేశాలు స్వాతంత్ర్యం పొందడానికి స్ఫూర్తిగా నిలిచిందని ఆయన తెలిపారు. అక్టోబర్ విప్లవ స్ఫూర్తి భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్య నినాదానికి కారణమైందని ఆయన అన్నారు. అక్టోబర్ విప్లవ 107వ వార్షికోత్సవం సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం అక్టోబర్ విప్లవ వార్షికోత్సవసభ, లెనిన్ శతవర్ధంతి సభలను సంయుక్తంగా నిర్వహించారు. శింగునర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలోబాగం హేమంతరావు మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్తుల నిరంకుశపాలనకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక, అట్టడువర్గాలు సాధించిన మహత్తర విజయమే అక్టోబర్ విప్లవం అన్నారు. అక్టోబర్ విప్లవం పాలితులను పాలకులుగా మార్చిందని ఈ విజయం రష్యాకే పరిమితం కాకుండా అనేక ప్రపంచదేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలకు సామాజిక ఉద్యమాలకు ప్రేరణగా నిలిచింద న్నారు. కారల్ మార్క్స్ ఎంగిల్స్ రచించిన మార్క్సిజం భావం మాత్రమే తప్పా ఆచరణ సాధ్యం కాదని ప్రచారం జరుగుతున్న రోజుల్లో మార్క్సిజాన్ని వాస్తవంలోకి తెచ్చిన మహనీయుడు లెనిన్ అని రష్యాదేశంలో ఆర్థిక అంతరాలు లేని నవీన సమాజాన్ని లెనిన్ నిర్మించారన్నారు. భారతదేశం సైతం బ్రిటీష్ పాలనలో మగ్గుతున్నతరుణంలో అక్టోబర్ విప్లవం భారతదేశస్వాతంత్ర్య ఉద్యమానికి దండుగా నిలిచిందని, ఆతరు వాత సోవిట్ రాష్యాతో 50 సంవత్సరాల పాటు భారతదేశ సంబంధాలను







కొనసాగించిందని హేమంతరావు తెలిపారు. దురదృష్టవశాత్ సోవిట్ రష్యా విడిపోయి. పతనమైన స్ఫూర్తి మాత్రం అనేక దేశాలలో సజీవంగా ఉందన్నారు. భారతదేశంలోను ఎ.ఐ.టి.యు.సి., ఆతరువాత 1925లో కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావానికి కారణమైంద న్నారు. లెనిన్ చారిత్రక పురుషుడని 54 సంవత్సరాలపాటు జీవించిన లెనిన్ మరణిం చి వందేళ్ళు అయిన కోట్లాది మంది మదిలో చిరస్థాయిగా నిలిచారని ఆయన తెలిపారు. భారతదేశంతో పాటు అనేక పెట్టుబడీదారి దేశాలు సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటున్నాయని ప్రపంచంలో ఉన్న ఆర్థిక, సామాజిక, రాజకీ య సమస్యలకు సోషలిజమే పరిష్కారమన్నా రు. మతోన్మాదం పెచ్చరిల్లిన ప్రస్తుత పరిస్థితులలో అభ్యుదయ భావజాలంతో ప్రజా సమస్యల పరిష్కారానికి సిద్ధం కావాల ని హేమంతరావు పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టుపార్టీ వందేళ్ళ సంబురాలను అదే సమయంలో లెనిన్ శతవర్ధంతి సభలను గ్రామగ్రామాన నిర్వహించి పార్టీశ్రేణులను కార్యోన్ముకులను చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు ముందు పార్టీ కార్యాలయం పైన పతాకాన్ని జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సభలో సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో ఎంపీ వద్దిరాజు మీడియా సమావేశం



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి ఆశీర్వాదం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నగరంలోని రోటరీనగర్‌కి చెందిన మాదాల వెంకట రామకృష్ణ కుమార్తె వివాహం స్థానిక ఎస్ఆర్ గార్డెన్స్‌లో గురువారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి పోటీ, టాలెంట్ టెస్ట్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7 :** మండల పరిధినర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకిపోటీ, టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాస్ రావు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులు తమ వైజ్ఞానిక టాలెంటును ప్రదర్శించడానికి, ప్రోత్సహించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు. 8 9 10 తరగతిలో విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి మార్కెట్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని పత్తి మార్కెట్ యార్డ్ నందు క్రయ విక్రయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. పత్తి అమ్మకం నిమిత్తం రైతులు మార్కెట్ యార్డ్ కు తీసుకుని వచ్చిన పత్తి బస్తాల తేమ శాతం నిర్ధారించే మాయిశ్చర్ మీటర్ల ద్వారా తేమను పరిశీలించి, ధరల వ్యత్యాసాలను పరిశీలించి రైతులకు అధిక ధర పొందుటకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. మార్కెట్ యార్డ్‌లో ఉన్న సౌకర్యాలను తెలుసుకుని మార్కెట్ యార్డ్ కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టాలని మార్కెట్ కార్యదర్శి, సిబ్బందిని ఆదేశించారు.

# వేతనాలు పెంపు కోరుతూ ఎస్ఎల్ఎస్ కార్మికుల ధర్నా



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7 :**
వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎల్ఎస్మిని హైడల్ కార్మికులు దుమ్ముగూడెం ఎస్ఎల్ఎస్ మిని హైడల్ ప్రాజెక్టు గేటు ముందు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్ మాట్లాడుతూ పవర్ ప్లాంట్ కార్మికుల వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేకసార్లు యాజమాన్యానికి వినతి పత్రాలు అందజేశామని యాజమాన్యం స్పందించిన కారణంగానే ప్రత్యక్షంగా పోరాటంలోకి వెళ్ళవలసి వచ్చిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే నవంబర్ 15వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే సిఐటియు ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ కార్మికులు ప్రాజెక్టుయాజమాన్యానికి సమ్మె నోటీస్ అందజేశారనిగుర్తుచేశారు. వేతన ఒప్పంద గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నప్పటికీ ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ యాజమాన్యం వేతనాలు పెంచకుండా తీవ్ర జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. ధరలు పెరుగుదల విపరీతంగా ఉందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచే విధంగా గతంలోని ఒప్పందం జరిగిందని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఒప్పందం ప్రకారం వేతనాలు పెరగాల్సి ఉందని ఈ విషయాన్ని యాజమాన్యానికి గుర్తు చేసినప్పటికీ యాజమాన్యం అందుకు అనుగుణంగా చర్చలు జరపటం లేదని మొండిగా వ్యవహరిస్తుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కార్మికులు చేపట్టిన దర్నాకి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని స రైతు సంఘం మండల అధ్యక్షులు ఎలమంచి శ్రీనివాస్ దుమ్ముగూడెం శాఖ నాయకులు సతీష్, హుస్సేన్ అహ్మద్ అన్నారు, ధర్నాకు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కె.ప్రకాష్ కార్యదర్శి నాగేశ్వరరావు,నాయకులు నగేష్, నరేంద్ర, రాజు, సతీస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ - ఖమ్మం విద్యుత్తు ఆఫీసులో మీటింగ్ హాలు, అదనపు గదులు నిర్మించాలి

- **సీఎండి వరుణ్ రెడ్డికి వినతి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
విద్యుత్ ఖమ్మం ఎస్ ఈ కార్యాలయములో, మీటింగ్ హాలు నిర్మించాలని, ఇరుకు గదులలో సిబ్బంది పని చేయవలసి వస్తుందని,అదనపు గదులు నిర్మించాలనీ, మధిర, కుసుమంచి, వైరా, తల్లాడలో రెవిన్యూ కార్యాలయలు ఏర్పాటుచేసి అనేక సంవత్సరాలు గడుస్తున్న సొంత భావనాలు లేవు, వాటిలో కార్యాలయాలు నిర్మించాలని, విద్యుత్తు ఆస్తులుచాలాచోట్ల ఆక్రమణకు గురవుతున్నాయని , ఆస్తుల బౌండరీ చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది . అలాగే కార్మిక సమస్యలు పరిష్కరించాలి. వీటితో పాటు జూనియర్ లైన్మెన్లు / జూనియర్ అసిస్టెంట్లు పోస్టులు భర్తీ చేయాలని , సబ్ స్టేషన్‌లలో ఖాళీ పోస్టులు భర్తీ చేసి ఫోర్ ప్లస్ వన్ చేయాలని,అన్ యూజ్డ్ (అన్యూస్డ్)పోస్టులు నింపాలని, ఆర్టిజన్ కన్వర్షన్ చేయాలని, పీస్ రేటు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, సంస్థలో మ్యూచువల్ / రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్లు చేయాలని, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, జేఏవోలకు ట్రైనింగ్ ఇప్పించాలని కోరుతూ విద్యుత్ శాఖ సీఎండి వరుణ్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు హాస్పటల్లో చికిత్స పొంది ప్రభుత్వ సహాయం కొరకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు చెక్కులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ అందజేశారు. మధిర -2, సిద్దినేని గూడెం, రొంపిమళ్ళ, కంభంపాడు, మల్లారం, రాయపట్నం, నక్కలగరువు, మడుపల్లి, మాటూరుపెట, మహాదేవపురం, సిరిపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 6,30,000రూ.ల విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీకృష్ణ, పులిబండ్ల చిట్టిబాబు, మువ్వ వెంకయ్య బాబు, పత్తేపరపు సంగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బోల్లెద్దు రాజేంద్ర, కోట నాగరాజు, మోదుగు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి డేవిడ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 1న ఎన్ ఆర్ఐ పేరెంట్స్ ఆత్మీయ వన సమారాధన



**వనం నాగయ్య, కెరటం న్యూస్**
డిసెంబర్ నెల 1వ తేదీ ఆదివారం చెరుకూరి వారి మామిడి తోట గొల్లగూడెం, ఖమ్మంలో జరపతలపెట్టిన మన ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశం మన అసోసియేషన్ అధ్యక్షురాలు కానూరి హిమబిందు సమక్షంలో బుధవారం ఉదయం 11.00 గం :లకు మన ఆఫీస్ నందు జరిగినది. ఈ సమావేశానికి ఎన్ ఆర్ ఐ పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు అందరూ పాల్గొని వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చినారు. మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు కార్తీక మాస వనభోజనాల కార్యక్రమంను డిసెంబర్ 1 ఆదివారం రోజున నిర్వహించాలని జిల్లాకమిటీ తీర్మానించనైనది. కావున సంఘ బాధ్యులు మరియు సభ్యులందరూ మీ వంతు సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఎన్ సీసీ విధులకు శాశ్వత కార్యాలయం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**
ఎన్.సి.సి. విధుల కోసం శాశ్వత కార్యాలయ భవనం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నగరంలో పలు స్దలాలను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఖమ్మం త్రీ టౌన్ లోని పాత డిఈఓ ఆఫీస్ ప్రాంగణం, జిల్లా సబ్ జైళ్ల అధికారి కార్యాలయం ప్రాంగణం స్థలాలను సందర్శించారు. ఆయా ప్రదేశాలను కలియతిరిగి కార్యాలయం విధుల నిర్వహణకు అనుకూలతను కలెక్టర్ పరిశీలించారు. మరింత విశాలమైన స్థలాలను గుర్తించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక కాల్వ ఒడ్డు వద్ద మున్నేరు తీగల వంతెన బిడ్జ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వైకుంఠదామం, కాల్వొడ్డు పరిసరాల ప్రాంతాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్లాన్ మ్యాప్ పై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానికల ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కర్నల్ ఎస్.కె. భద్ర, కర్నల్ నవీన్ యాదవ్, జిల్లా జైళ్ల అధికారి జి. వెంకటేశ్వర్లు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన భద్రాచలం నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీధర్ కుమార్



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7:**సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండల పరిధి నడికుడి గ్రామ పంచాయతీలో నడికుడి, నందులచెలక గ్రామాలలో జరుగు తున్న కుటుంబ సర్వే కార్యక్రమాన్ని భద్రాచలం నియోజక వర్గ ప్రత్యేక అధికారి శ్రీ సుధీర్ కుమార్ (డిఎల్‌పిఓ) గురువారం పరిశీలించారు. ఎనుమ్యూ లెటర్లను సర్వే తీరును అడిగి తెలుసుకున్నారు.. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీ రామకృష్ణ పంచాయ తీ కార్యదర్శి రంజిత్ కుమార్.. ఏనుమ్యూ లెటర్స్ నందులచెలక ఎస్ జి టి నాగమణి, నడికుడి ఎస్‌జిటి మోహన్ లు పాల్గొన్నారు.

### నారాయణరావుపేట అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7 :** మండల మరిది పి.నారాయణరావుపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కూరం ప్రసాద్ కు చెందిన ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోగా ఆ అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధి శ్రీ భీమవరపు వెంకటరెడ్డి సహకారం తో ఇంటి సామాగ్రి నిత్యవసర సరుకులు నగదును భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కల్లూరి ఆదినారాయణ పిలక వెంకటరెడ్డి కృష్ణ సరియం సీతారాం, జాన్సన్ కూరం వెంకటేష్ అపక భద్రయ్య కల్లూరి లక్ష్మీ నర్సు ఇతర గ్రామస్థులు పాల్గొన్నారు.

# కే రేగుబల్లి ఆశ్రమ పాఠశాలకు సోషల్ ఉపాధ్యాయులు కేటాయింపు

- **కెరటం వార్త కథనానికి స్పందన**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7:** ఎట్టకేలకు దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో గల కే రేగుబల్లి 1 ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు సోషల్ ఉపాధ్యాయులను అధికారు లు కేటాయించారు. ఈ పాఠశాలకు ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలకు కేటాయించిన ఇద్దరు సోషల్ ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆ సబ్జెక్టు పాఠాలు బోధించే నాధుడు లేక ఆ సబ్జెక్టులో విద్యార్థుల చదువులు వెనుకబడ్డా యి. సోషల్ ఉపాధ్యాయుల కొరతపై పాఠశా లకు సంబంధించిన ఉపాధ్యాయుల పూర్తి వివరాలు సేకరించిన కెరటం గత రెండు రోజుల క్రితమే కే రేగుబల్లి 1 ప్రభుత్వ గిరిజన



బాలికల ఆశ్రమ పాఠశాలలో సోషల్ ఉపాధ్యా యుల కొరత అనే శీర్షికను ప్రచురించింది. దీంతో ఐటిడిఏ అధికారులు. ఈ విషయంపై చర్యలకు పూనుకున్నారు. సమస్య పరిష్కరించే దిశగా అడుగులు వేశారు. దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సిఆర్‌టి యుగంధర్, పాల్వంచలు సోషల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తు న్న సిఆర్‌టి సురేష్ లను డిప్యూటేషన్ పై కే రేగుబల్లి 1 బాలికల ఆశ్రమ పాఠశాలకు కేటాయిస్తూ ఐటిడిఏ విద్యా విభాగం అధికారు లు ఆదేశాలు జారీ చేయగా. ఈ మేరకు గురువారం సోషల్ ఉపాధ్యాయులు యుగంధర్ సురేష్ లు కే రేగుబల్లి 1 బాలికల ఆశ్రమ పాఠశాలలో విధులలోకి చేరారు. ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రికి జాయినింగ్ అందజేయగా వారికి సబ్జెక్టుకు సంబంధించిన టీచింగ్ మెటీరియల్ టైం టేబుల్ ని పరీక్ష పత్రాలను వారికి అందజేశారు.

# ఆదివాసి ఆణిముత్యాన్ని మంచి కమ్యూనిస్టుని కోల్పోయాం

- **రమేష్ మృతి పార్టీకి తీరని లోటు**
- **రమేష్ కుమార్తె ఉన్నత చదువుల బాధ్యత తామే తీసుకుంటాం**
- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం నవంబర్ 7 :** ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ఆణిముత్యాన్ని ఓ మంచి కమ్యూనిస్టుని యోధుడిని కోల్పోయిం దని భౌతికంగా ఆయన మన ముందు లేకున్న చేసిన సేవలు ప్రజల హృదయంలో ఎప్పటికీ స్థిరస్తాయి గా నిలిచి ఉంటాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,భద్రాచలం శాసన సభ్యులు డా. వెంకట్రావ్ లు అన్నారు. గురువారం ఆర్లగూడెం గ్రామంలో పాయం రాజు అధ్యక్షతన కొర్సా రమేష్ సంస్మరణ సభ నిర్వహించారు. వేలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్నేహితులు సహచరులతో ఆర్లగూడెం గ్రామం జన సందోహంతో నిండిపోయింది. ఆదివాసీ సాంప్రదాయాలతో అమరజీవి రమేష్ ఇంటి వద్ద పెద్దకర్మ కార్యక్రమాన్ని ఆదివాసి కుల పెద్దలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూనం లేని సాంబశివరావు ముందుగా అమరజీవి కోర్స రమేష్ స్తూపాన్ని ఆవిష్కరించగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా ఎగురవేశారు . అనంతరం జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ రమేష్ ఆది నుంచి ఒక నిబద్ధత కలిగిన నాయకుడిగా ప్రజల కష్టాలు తెలుసుకుని ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని



సేవలు చేశారన్నారు. అయనా 2006లో ఆర్లగూడెం సర్పంచ్ గా ఎన్నికైనా నాటి నుండి పార్టీకి మంచి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. చిన్న వయసులో గుండెపోటుతో ఆయన మృతి చెందటం బాధాకరమన్నారు. బ్రతికి ఉన్నంత కాలం చేసిన మంచి మాత్రమే శాశ్వతంగా నిలుస్తుందని నేడు ఆయన సంతాప






సభకు వచ్చిన జనజాతర చూస్తుంటే అర్ధం అవుతుందని రమేష్ ఎప్పటికి ప్రజల మనిషే అని తెలిపారు.

**రమేష్ కుమార్తె ఉన్నత చదువులకు బాధ్యత తీసుకుంటాం**

కొర్సా రమేష్ మృతితో పెద్ద దిక్కున కోల్పోయిన ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని కోణంనేని సాంబశివరావు అన్నారు. ఆయన 22 ఏళ్ళ వయసు గల కుమార్తె ఎంతవరకు చదివితే అంతవరకూ తాము స్వంత కుంటుభ సభ్యులు గా భాద్యత తీసుకుని చదివిస్తామని రమేష్ భార్య లక్ష్మి కూతురు లిఖితకు భరోసా కల్పించారు.

**రమేష్ ఆశయ సాధనకు కృషి చేద్దాం**

కొర్సా రమేష్ ఆశయానికి ప్రతి ఒక్కరం పాటుపడాలని సీపీఐ జిల్లా సమితి సభ్యులు మండల కార్యదర్శి రావుల పల్లి రవికుమార్ రాష్ట్ర



సమితి సభ్యులు కల్లూరి వెంకటేస్వర రావు అన్నారు. ఈ సందర్భంగా రమేష్ స్మారకం గా ఇటీవల ఆర్లగూడెం గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించాగా విజతలకు బహుమతులను కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబ శివరావు, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుల చేతుల మీదుగా అందజేశారు.మొదట బహుమతి కొత్త మారెదుబాక టీం రూ.15000/- లను రెండో బహుమతి పాత మారెదుబాక టీం రూ. 7500/-లను మూడవ బహుమతి చేరుపల్లి టీం 3500/- లను నాల్గోవ బహుమతి ఆర్లగూడెం టీం లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మీసాల భాస్కర్ రావుఏపురి వెంకటేశ్వరరావు ఎస్ వి ఎస్ నాయుడు మహేష్ కిలిమి ఎల్లారెడ్డి,బొల్లోజు వేణు,తాటిపూడి రమేష్, సిపిఎం నాయకులు కారం పుల్లయ్య,మర్మం చంద్రయ్య,సరియం కోటేశ్వర రావు కాంగ్రెస్ నాయకులు కుంజా శ్రీనివాస్, పిలక వెంకటరమణ రెడ్డి,ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు సోయం. కామరాజు తదితరులు పాల్గొన్నారు.